RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 14 శనివారం సంపుటి : 28 సంచిక : 293



2లో

రాష్ట్ర స్థాయి మెన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ సెలెక్షన్స్

# రైతన్నకు అండగా వైసీపీ నిరసన కార్యక్రమం

## - కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన వైకాపా నాయకులు



అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 13):

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్, రైతన్నలకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలేక పోయింది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. వీటిని ప్రభుత్వ వైఫల్యాలుగా ఆరోపిస్తూ జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో జిల్లాలోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.పార్టీ శ్రేణులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉచిత పంటల భీమాను పునరుద్ధ రించాలని, తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,తక్షణమే రైతన్నకు ఏడాదికి 20 వేలు పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు.తేమ లెక్కల పేరుతో రైతన్నలను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించి దళారీ వ్యవస్థ ను తొలగించాలని పార్లమెంటు ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతన్నకు జగనన్న అజెండా అండగా నిలిచిందని వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతన్నలకు ముందే చెప్పిన హామీ ప్రకారం రైతు భరోసా, ఇన్ పుట్ సబ్సిడీ, ఉచిత పంటల భీమా,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. ప్రతీ సీజన్ ప్రారంభానికి ముందే రైతన్నకు దన్నుగా రైతు భరోసాను నేరుగా దళారీ వ్యవస్థ

2లో

## రెవిన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలి

- సమస్యలను పరిష్కరించడంలో జాప్యం తగదు
- మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్



అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 13):

ప్రజలు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ త్రివినాగ్ సూచించారు. మండలం లోని మీర్జపేట గ్రామంలో తహసీల్దార్ యు. విజయ భాస్కర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన రెవిన్యూ సదస్సు లో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం మండలంలోని ప్రజలు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, వచ్చిన భూ సమస్యలను సత్వరమే పరిష్కారం చూపెందుకు

2లో

## హత్య కేసులో ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు



- సమర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ దామోదర్

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

హత్యకేసులో ఆరు మంది నిందితులకు మార్కాపురం జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. సమర్ధవంతమైన ట్రయల్ రన్ ద్వారా పోలీసులు తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేశారని జిల్లా ఎస్పీ దామోదర్, పోలీసు అధికారులను, సిబ్బంది ని అభినందించారు.కేసు వివరాలు ఇలా ఉన్నాయి. దోర్నాల మండలం లోని బొమ్మలాపురం గ్రామనికి చెందిన ఒంగోలు ఎఫ్రేమ్ (35 ) అనే వ్యక్తి సోదరి కెలీటాను సుమారు 15 ఏళ్ల క్రితం పరిశపోగు దావీదు వివాహం చేసుకున్నాడు. తర్వాత 4 నెలల క్రితం రైలు ప్రమాదంలో మరణించాడు. దావీదు మరణాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన అతని సోదరులు పరిశపోగు కరుణ కుమార్ జయరావు, ఆనందరావు, జాన్, నరేష్ , విల్సన్ లు ఒంగోలు ఎఫ్రీమ్,అతని కుటుంబ సభ్యులు దావీదు మరణానికి కారణమని పగ పెంచుకున్నారు.2015వ సంవత్సరం సెప్టెంబర్ 6వ తేదీ న ఒంగోలు ఎఫ్రేమ్ కాలకృత్యాలు తీర్చుకోవడానికి గ్రామ శివార్లకు వెళ్ళగా, దావీదు సోదరులు అతని కాళ్ళు, చేతులు పై రాళ్లతో విచక్షణారహితంగా కొట్టగా, తీవ్ర గాయాలవడంతో దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్చారు.ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అదే రోజు సాయంత్రం మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించి, అక్కడి నుంచి గుంటూరు జి జి హెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఒంగోలు ఎఫ్రేమ్ మరణించాడు. ఈ ఘటనలో అప్పట్లో దోర్నాల పి.ఎస్. లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయగా,అప్పటి వై.పాలెం సీఐ కె.రవికుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపించి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.బాలునాయక్ ప్రాసిక్యూషన్

2లో

## రాష్ట్ర స్థాయి మెన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ సెలెక్షన్స్

**మొదటి పేజి తరువాయి**

అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్13): జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ ఆనంద్ మినీ స్టేడియం నందు 8వ రాష్ట్ర స్థాయి మెన్‌బాక్సింగ్ ఛాంపియన్ షిప్ కు జిల్లాస్థాయి బాక్సింగ్ టోర్నమెంట్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా బాక్సింగ్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.లూమెన్ రాజ్  బాక్సింగ్ ప్రారంభించారు. గెలుపొందిన క్రీడాకారుల్లో 55 కేజీల విభాగంలో షేక్.ఆసిఫ్, 60 కేజీల విభాగంలో పి. రమేష్. 65 కేజీల విభాగంలో బి ఏడుకొండలు, 70 కేజీల విభాగంలో పి.కిషోర్, 75 కేజీల విభాగంలో డి.గణేష్, 80 కేజీల విభాగంలో కే వంశీకృష్ణ, 85 కేజీల విభాగంలో ఐ జస్వంత్ 90 కేజీల విభాగంలో ఏ రామస్వామిలకు  సర్టిఫికెట్ అందజేశారు. ఈ నెల19, 20 తేదీల్లో నిర్వహించే 8వ రాష్ట్రస్థాయి సీనియర్ బాయ్స్ బాక్సింగ్ టోర్నమెంట్ కాకినాడ జిల్లా లోని పిఠాపురంలో పాల్గొననున్నారు. ఈ బాక్సింగ్ సెలక్షన్ ను ప్రకాశం జిల్లా బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు ఆధ్వర్యంలో నిర్వహించగా గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

## రైతన్నకు అండగా వైసీపీ నిరసన కార్యక్రమం

**మొదటి పేజి తరువాయి**

లేకుండా అకౌంట్ల లోకి వేయడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం నాయకులు కలెక్టర్ ఆఫీస్ లో డి ఆర్ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ  అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం శాసనసభ్యులు చంద్రశేఖర్, కొండేపి నియోజకవర్గ ఇంఛార్జి ఆదిమూలపు సురేష్, ఒంగోలు నియోజకవర్గం  ఇంఛార్జి చుండూరు రవి,మార్కాపురం నియోజకవర్గం ఇంఛార్జి అన్నా రాంబాబు, గిద్దలూరు నియోజకవర్గం ఇంఛార్జి కె.పి నాగార్జున రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఇంఛార్జి నారాయణ యాదవ్,మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి,మాజీ ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్, లిడ్ క్యాప్ మాజీ చైర్మెన్ కాకుమాను రాజశేఖర్,మాదిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కనకారావు మాదిగ, రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మెన్ బన్ని,పట్టణ అధ్యక్షులు శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు

**మొదటి పేజి తరువాయి**

తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది, సాక్షులను కోర్ట్ లో సమయానుసారం హాజరు పరుస్తూ  జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్  ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుల పై నేర నిరూపణ చేశారు. సాక్ష్యాధారాలు ఉండడం వల్ల శుక్రవారం మార్కాపురం 6 వ అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ కోర్ట్ జడ్జి  యం.శుభవాణి  ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ.1000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటం లో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి వై.పాలెం సీఐ కె.రవికుమర్, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఐ.వి. శ్రీనివాసరావు, దోర్నాల పియస్ కానిస్టేబుల్ పి. నాగేశ్వరరావు, ప్రస్తుత తర్లుపాడు పియస్ కానిస్టేబుల్ లక్ష్మణ్ నాయక్ లను జిల్లా ఎస్పీ  ప్రత్యేకంగా అభినందించారు.

## రెవిన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజి తరువాయి**

చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి,సచివాలయ సిబ్బంది వి ఆర్ ఓ మస్తాన్ వలి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి, సర్వేయర్ రవీంద్ర రెడ్డి, శ్రీను, మస్తాన్ రెడ్డి, సావిత్రి, రఫీ, శంకర్, టీడీపీ నాయకులు కూచిపూడి రోశప్ప నాయుడు, గుర్రపుశాల నరసింహ, పెసల వెంకటేశ్వర్లు,ప్రజలు  పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

### - ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ డిమాండ్



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 13): పులివెందుల నియోజకవర్గం లో వేముల మండలంలో వార్తల కవరేజ్ కోసం వెళ్ళిన జర్నలిస్టులపై అనాగరికంగా దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ డిమాండ్ చేశారు.ఇటీవల హైదరాబాదులో టీవీ9, సుమన్ టీవీ ప్రతినిధులపై అలాగే పులివెందుల నియోజకవర్గంలో శుక్రవారం జర్నలిస్టుల పై దాడి చేయడాన్ని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో జర్నలిస్టులు ప్రదర్శన నిర్వహించారు.  ఈ సందర్భంగా ఎన్ వి రమణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభం గా ఉన్న పత్రిక వ్యవస్థపై రోజు రోజుకు దాడులు తీవ్రతరం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ అని అన్నారు.జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి.రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రదర్శన అనంతరం జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం  డీఏవో కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు  మూల అల్లూరి రెడ్డి, యూనియన్ జిల్లా కోశాధికారి డి బాబి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె బాజీవలి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె ఆజ్మతుల్లా (అన్ను), సయ్యద్ షాకీర్, టివి9 ఎం.పవన్ ,వేశపోగు రాజు,మల్లిఖార్జున,ఎస్ కె రఫీ, ఎస్ కె మస్తాన్,రాజ్ కమల్, శేఖర్, శ్రీధర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తప్పక ఈ పంట లో నమోదు చేయించుకోవాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్13):

పంటలు సాగు చేసే ప్రతీ రైతు ఈ పంటలో నమోదు చేయించుకోవాలని ఏ ఒ దేవిరెడ్డి శ్రీనివాసులు సూచించారు.రబీ సీజన్ లో రైతులు సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరుటకు మిముము, జొన్న, మొక్కజొన్న, శనగ, మిరప పంటలకు బీమా చెల్లింపుకు డిసెంబర్ 15,వరి పంటకు 31వ తారీకు తుది గడువు అని రైతులకు అవగాహన కల్పించారు.రైతులు రబీ సీజన్ యందు సాగు చేసిన అన్నీ పంటలను రైతు సేవాకేంద్రం సిబ్బందిని సంప్రదించి, ఈ- పంట నమోదు చేపించుకోవలని తెలిపారు. ఈ పంటలో నమోదు అయ్యి, నోటిఫై చేయబడిన పంటలకు మాత్రమే ఫసల్ బీమా యోజన పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా శనగ రూ.368, మిముములు రూ.103, మొక్కజొన్న రూ.105ఎండు మిరప రూ.525, జొన్న రూ.60 లు ఎకరానికి రైతులు డిసెంబర్ 15 వ తారీకు లోపల వరి రూ.215, డిసెంబర్ 31 లోపల  మీ సేవల ద్వారా గాని, సి.యస్.సి సెంటర్ల ద్వారా గాని బీమా చెల్లిచాలని తెలిపారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



అగ్ని న్యూస్,కంభం(డిసెంబర్ 13):

మార్కాపురం డివిజన్ పరిధిలో దొంగతనాలకుపాల్పడుతున్న ఓ దొంగను కంభం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుపడ్డదొంగ నుంచి రూ..5 లక్షల విలువ చేసే బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నట్లు కంభం సర్కిల్ సిఐ మల్లిఖార్జున్, ఎస్సై నరసింహారావు సమక్షంలో కంభం మండలం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్కాపురం డివిజన్ డీఎస్పీ నాగరాజు తెలియజేశారు. మార్క్ మండలం భూపతి పల్లికి చెందిన ఈశ్వర్ రెడ్డి, తర్లపాడులో ఒకటి, కంభంలో రెండు దొంగతనాలు చేసినట్లుగా డీఎస్పీతెలిపారు. విలేకర్ల సమావేశంలో సీఐ మల్లికార్జున్, ఎస్సై నరసింహారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేతివాటం చూపించిన చోరుడు

**- సుమారు 40 వేల రూపాయలు దొంగతనం**



అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 13):

అంబేద్కర్ భవనంలో రైతన్నకు అండగా వైఎస్ఆర్సిపి అనే కార్యక్రమంలో నాయకులు పార్టీ కార్యకర్తలు బిజీ బిజీగా ఉండగా దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు.నెల్లూరు కి చెందిన క్రాంతి అనే జేబుదొంగ సందట్లో సడే మియా లాగా తన పని తాను చేసుకుంటూ దాదాపు 40 000 దాకా దొంగలించాడు.ఇది గమనించిన కొత్తపట్నం ఎంపీపీ లంక పోతు అంజిరెడ్డి తదితరులు ఆ దొంగను పట్టుకుని, దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. దొంగను పోలీసులు తాలూకా స్టేషన్ కు తరలించారు.

## రైతు సేవా కేంద్రం అకస్మిక సందర్శన



అగ్నిన్యూస్,పెద్దరవీడు(డిసెంబర్13): మండలంలో మండల వ్యవసాయ అధికారి ని కె బుజ్జి బాయి దేవరాజు గట్టు రైతు సేవా కేంద్రానికి అకస్మాత్తుగా సందర్శించి ఈ పంట వెరిఫికేషన్ చేయడం జరిగింది. అదేవిధంగా అక్కడున్న గ్రామ వ్యవసాయ సహాయలుకులకి ప్రతి ఒక రైతుకి ఈ పంట కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు.ఈ పంట నమోదు చేసుకోవడానికి రైతులు కచ్చితంగా తమ పంట పాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ డాక్యుమెంట్స్, కౌలు రైతులు అయితే కౌలు కార్డు, తీసుకొని రావాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్క రైతు ఈ పంటను నమోదు చేసుకోవాలని గ్రామంలో దండోర వేయించారు. ఈ పంట అనేది ప్రతి ఒక్క రైతు పొలంలోకి వెళ్లి రైతు ఫోటో దిగి ఆన్లైన్లో చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ఏ పథకాల కైనా ఈ పంట లో నమోదై ఉండాలని చెప్పారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన గురించి రైతులకి వివరంగా చెప్పారు.ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన వలన రైతులకి తుఫాన్లు, కరువులు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించడం,వాతావరణ అంశాల ఆధారముగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం, ఎంపిక చేసిన పంటలను సాగుచేస్తూ నిర్ణీత సమయం లో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకములో చేరడానికి అర్హులే అని తెలిపారు. ఈ పథకం ఆఖరి తేదీ డిసెంబర్ 15న ముగుస్తుందని తెలిపారు.

## సాక్షి జర్నలిస్టులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



**- జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాళంరాజు రామకృష్ణ**

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 13):

పులివెందుల నియోజకవర్గం వేముల మండల కేంద్రంలో తహసీల్ధార్ కార్యలయం లో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన సాక్షి టివి శ్రీనివాసులు, కెమెరామెన్ రాము, సాక్షి పత్రిక రిపోర్టర్ రాజారెడ్డి లపై ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు వచ్చిన కొంత మంది గుండాలు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడాన్ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) జిల్లా ప్రధాన కార్యదర్శి కాళంరాజు రామకృష్ణ ఒక ప్రకటనలో ఖండించారు. జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా కెమెరాలను, సెల్ ఫోన్లను లాక్కొని పగులగొట్టడం తీవ్రంగా పరిగణించి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, జర్నలిస్టుపై దాడుల నియంత్రణ కమిటిలను ప్రభుత్వం వెంటనే నియమించాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ముస్లిం యూత్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ఎన్ జి ఓ అర్హత



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్13): విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో జరుగుతున్న స్వర్ణఆంధ్ర 2047 విజన్ కార్యక్రమంలో యర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీకి ఎన్ జి ఓ అర్హత కల్పించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ కి దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తూ యం వై ఎస్ ఎస్ ను గుర్తించి ఎన్ జి ఓ అర్హత కల్పించి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనటానికి అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ తమీన్ అన్సరియా కు కృతజ్ఞతలు తెలిపారుఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ ఈ ప్రణాళిక యొక్క లక్ష్యం 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ఒక అభివృద్ధి చెందిన సంపన్నమైన రాష్ట్రంగా మార్చడమని, అంతేగాక వివిధ రంగాలలో అభివృద్ధిని సాధించ డానికి వివిధ లక్ష్యాలు వ్యూహాలు ఉన్నాయని అందులో విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యావరణం ఉన్నాయని తెలిపారు.

## నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలి

### - తహసిల్దార్ విజయభాస్కర్



అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్13):మండలంలోని పోతలపాడు, తుమ్మల చెరువు, మీర్జా పేట, కొండారెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించే నీటి సంఘాల ఎన్నికలను విజయవంతం చేసే విధంగా వ్యవహరించాలని అధికారులకు తర్లుపాడు తహసిల్దార్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మండల తహసిల్దార్ సాగునీటి ఎన్నికలపై అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని తహసిల్దార్తెలిపారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని ఇప్పటికే స్థానిక పోలీసు అధికారులతో కలిసి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించినట్లు తెలిపారు. ఈ ఎన్నికలు సజావుగా శాంతియుతంగా ముగించేందుకు ప్రజలందరూ సహకరించాలని తహసిల్దార్ కోరారు.

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం




### - అడ్డగోలు హామీలు ఇచ్చి అధికార పీఠం చేపట్టిన కూటమి ప్రభుత్వం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్13):హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. అన్నదాతకి అండగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో పాటు రైతాంగం కూడా స్వచ్ఛందంగా చలో ఒంగోలు కార్యక్రమానికి ప్రయాణమయ్యారు.అధికారం కోసం ఎన్ని అడ్డగోలు హామీలను అయినా ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన వారిపై క్రిమినల్ కేసులు బనాయించడం ఈ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్యగా మారిందన్నారు. అధికారం చేపట్టి ఆరు నెలలు గడిచిన పెన్షన్లను మంజూరు చేశామని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం అర్హులైన పెన్షన్ దారుల పెన్షన్లు తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని విమర్శించారు.అమ్మకు వందనం లేదు నాన్నకు ఇంధన మాత్రం బాగానే ఇస్తున్నారని అన్నారు. మహిళా తల్లులకు ఉచిత బస్సు ఎక్కడ, ఆడబిడ్డక 1500 ఎక్కడ, రైతాంగాన్ని ఆదుకునేది ఎక్కడ ఎప్పుడు, మహిళలకు ఇస్తానన్న 15000 ఏనాడు అంటూ ఆయన ప్రశ్నించారు.చివరకు స్కాలర్షిప్ సైతం విద్యార్థులకు చెల్లించలేని పరిస్థితులలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఒకవైపు యదేచ్ఛగా ఉచిత రేషన్ బియ్యం విదేశాలకు సైతం తరలుతుంటే ఆ బియ్యం దొంగలు ఏ పార్టీకి చెందినవారు మీకు తెలియదా అంటూ ఆయన ప్రశ్నించారు.ఒకవైపు కూటమి ప్రభుత్వంలో తప్పులు దొర్లు తింటే దొంగ దొంగ రీతిలో ప్రతిపక్ష పార్టీపై విమర్శలు చేయటం వారు చేసిన తప్పులను ఇతరులకు ఆపాదించడం వారికి మాత్రమే చెల్లుతుందన్నారు.అధికార ప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన ఆరు నెలల్లోని రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ పనితీరును విమర్శిస్తున్నారని భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల వెంట జగనన్న పయనం ఆయన వెంటనే రాష్ట్ర ప్రజలు నడిచే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు. భారీ కాన్వాయ్ వెంట ఒంగోలు కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శభాష్ ఆన్సారియ..! - కలెక్టర్ ని ప్రశంసించిన సీఎం



అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 13):

జిల్లా విజన్ డాక్యుమెంట్ 2047 కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్రశంస లభించింది.హౌ స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంటునుహౌరూపొందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రమంలో జిల్లాల వారీగానూ విజన్ డాక్యుమెంట్లను కోరింది. ఈ నేపథ్యంలో అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజున జిల్లాలో అభివృద్ధికి ఉన్న అవకాశాలు, రంగాల వారీగా దృష్టి సారించాల్సిన అంశాలు, వాటి సాధనకు చేపట్టాల్సిన చర్యలను ప్రస్తావిస్తూ కలెక్టర్.ఏ. తమీమ్ అన్సారియా ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్హౌ రెండో స్థానంలో నిలిచింది. దీర్ఘ దృష్టితో ఈ డాక్యుమెంటును సమగ్రంగా రూపొందించారంటూహౌ కలెక్టరును, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రత్యేకంగా ప్రశంసించారు.జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా విజన్ డాక్యుమెంటును రూపొందించిన కలెక్టరుకు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ,డి.ఆర్.ఓ.బి. చిన ఓబులేసు,అన్ని శాఖల జిల్లా అధికారులు అభినందనలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన రాష్ట్ర పర్యాటక కార్పోరేషన్ చైర్మన్

అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 13): పట్టణంలోని కె.బి.రెస్టారెంట్లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ హాజరై ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి.పిచ్చయ్యను ఘనంగా సన్మానించారు. జై శ్రీకృష్ణ బి.సి సమితి వ్యవస్థాపకులు వి. కృష్ణారావు ఆధ్వర్యంలో, జై శ్రీకృష్ణ బి.సి సమితి అధ్యక్షులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ ఈ ఆత్మీయ అభినందన సభకు అధ్యక్షత వహించారు. బాలాజీ మాట్లాడుతూ విద్యారంగంలో మొర్రి. పిచ్చయ్య విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని, వీరి సేవలు అభినందనీయమని ప్రశంసించారు.ద్రావిడ దేశం పార్టీ వ్యవస్థాపకులు వీ.కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ అవార్డు మన జిల్లావాసికి రావడం గర్వంగా ఉందన్నారు.జై శ్రీకృష్ణ బి.సి సమితి అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలోను, విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయటంలోను, విద్యార్థులలో దాగిన నైపుణ్యాలను వెలికితీయడంలోను ప్రధాన పాత్ర పోషిస్తున్నరన్నారు. అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ తన వృత్తిపరమైన, సామాజిక సేవా కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు తనను అవార్డుకు ఎంపిక చేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతులమీదుగా అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జై శ్రీకృష్ణ బి.సి సమితి సభ్యులు డాక్టర్ శ్రీకాంత్, రవి కిరణ్,గురు ప్రసాద్, శ్రీనివాస్ కృష్ణ ,సురేష్,రంజిత్, శ్రీనివాసులు, చిరంజీవి, చంటి తదితరులు పాల్గొని దుశ్శాలువలతో,పూలమాలలతో ఘన సన్మానం చేశారు. అభినందన సభలో పాల్గొని తనను సన్మానించిన జై శ్రీకృష్ణ బి.సి. సమితి కార్యవర్గ సభ్యులకు పిచ్చయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

## పాత్రికేయుల సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తాం




(అగ్ని ప్రతినిధి,విజయవాడ)

రాష్ట్రంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని జాప్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పున్నంరాజు యుగంధర్ రెడ్డి తెలిపారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ యు జె) జాతీయ కార్యవర్గ సమావేశాలను దిగ్విజయం చేసిన అందరికీ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. విజయవాడలో డిసెంబర్ 11 , 12 తేదీల్లో నిర్వహించిన ఎన్ యు జె జాతీయ కార్యవర్గ సమావేశాలు ఫల ప్రదంగా ముగిశాయని, ఈ సమావేశాల నిర్వహణ బాధ్యత స్వీకరించిన జాప్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి వి ఎస్ ఆర్ పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి ఎం యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చ జరిగిందని వాటి పరిష్కారానికై పలు తీర్మానాలను జాతీయ కార్యవర్గం ఆమోదించిందని తెలిపారు. దేశంలోని 20 రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్యూజే ప్రతినిధులకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నేతలు ,సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళతామని స్పష్టం చేశారు.



## ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళ జాబితాలో నిర్మల సీతారామన్



(అగ్ని ప్రతినిధి,న్యూఢిల్లీ)

ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనమహిళల జాబితాలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ విడుదల చేసిన వంద మంది శక్తివంతమైన మహిళల జాబితాలో వరుసగా ఆరో సారి నిర్మలమ్మ కు అవకాశం దక్కింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఫోర్బ్స్ 2024 సంవత్సరానికి గానూ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితా ప్రకటించింది. ఇందులో వరుసగా ఆరో సారి నిర్మలమ్మకు చోటు లభించింది. భారత్ నుంచి మొత్తం ముగ్గురు మహిళలు ఈ జాబితాలో ఉండగా.. వారిలో ఆర్థిక మంత్రి అగ్రస్థానంలో ఉండటం విశేషం. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 32వ స్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇక, భారత్ నుంచి హెచ్సీఎల్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. గతేడాది కూడా ఆమె శక్తిమంతమైన మహిళగ చోటు దక్కించుకున్నారు.

## ఆయనేమైనా సరిహద్దుల్లో యుద్ధం చేశాడా?



### - బన్నీ పై రేవంత్ సంచలన వ్యాఖ్యలు

(అగ్ని ప్రతినిధి, హైదరాబాద్)

సినిమా వాళ్ళు పైసలు పెట్టారు, సంపాదించుకున్నారు. పోయిన మహిళ ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. న్యూఢిల్లీ లో ఒక జాతీయ చానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి పై విధంగా వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్ అరెస్టు చేసామంటున్నారు.. అక్కడ మహిళ చనిపోయిందనే విషయం మరువరాదు అని అన్నారు.ఆమె కొడుకు ఇంకా ప్రాణాలతో పోరాటం చేస్తున్నాడని రేవంత్ అసహనం వ్యక్తం చేశారు. ఇది ప్రజలకు కనపడదా? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటనపై క్రిమినల్ కేసు బుక్ అయిందన్న రేవంత్, పది రోజుల తర్వాత పోలీసులు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారన్నారు.జనం ప్రాణం పోయినా కేసు పెట్టొద్దా అంటూ ఫైర్ అయ్యారు రేవంత్. ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏముండదన్నారు. కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే ఎటువంటి సమస్య ఉండక పోయేదన్న ఆయన, కారులోంచి బయటికి వచ్చి చేతులూపి హడావిడి చేశాడని, దాంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు అని అన్నారు, దీంతో జనం వత్తిడి కంట్రోల్ కాలేదన్నారు. అందుకే అల్లుఅర్జున్ పై పోలీసులు కేసు పెట్టారని స్పష్టం చేసారు.అక్కడ మహిళ ప్రాణం పోయింది దీనికి ఎవరు బాధ్యులని నిలదీశారు.తనకు చిన్నప్పటినుంచి అల్లు అర్జున్ తెలుసన్న ఆయన అతనికి నేను తెలుసన్నారు. అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ నేత అని, అల్లు అర్జున్ కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నేత, నాకు బంధువు అన్నారు ఆయన. అల్లు అర్జున్ భార్య మాకు బంధువని రేవంత్ వివరించారు. అలాగే హెూం శాఖ తన వద్ద ఉందన్నారు. ఈ కేసుకు సంబంధించినటువంటి రిపోర్ట్ తనకు స్పష్టంగా తెలుసని చనిపోయిన మహిళ కొడుకు ఇంకా కోమాలోనే ఉన్నాడని తెలిపారు. సినిమా కోసం పైసలు పెట్టారు పైసలు సంపాదించారని వాళ్ల ప్రత్యేకంగా దేశం కోసం చేసింది ఏం లేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి.



# హత్యకేసులో ముద్దాయి అరెస్టు



- మీడియా కు వివరాలు వెల్లడించిన డిఎస్పీ

అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 13):

తీగలాగితే డొంక కదిలింది అన్న ఛందంగా ఒకటి కాదు రెండు హత్యల్లో ముద్దాయిగా మారిన వ్యక్తిని గిద్దలూరు పోలీసులు అరెస్టు చేశారు. చిన్ననాటి మధుర స్మృతులు.. అక్రమ సంబంధంగా మారి విషాదంగా ముగిసిన ప్రేమ వ్యవహారం ఇది. అక్రమ సంబంధాలు ఎప్పుడూ తియ్యగా మొదలవుతాయి,కానీ విషాదంగా ముగుస్తాయనడానికి ఉదాహరణ గా పేర్కొనవచ్చు. హత్యకేసు విచారణ తర్వాత డిఎస్పీ నాగరాజు చెప్పిన..తన 34 ఏళ్ల సర్వీసులో ఇలాంటి ఘటన చూడలేదు.. అంటే అర్దం చేసుకోవచ్చు...!ఈనెల నెల 6వ తేదీన గిద్దలూరు పట్టణం ఒక షాపులో పనిచేస్తున్న పాకిన సుభాషిణి (24) రజక వీధిలోఉన్న తన ఇంటికి భోజనానికి ఇంటికి రాగా మధ్యాహ్నం సుమారు 2.50 గంటల సమయంలో శ్రీకర్ ఉరఫ్ నాని (24) కూరగాయలు కోసే కత్తితో సుభాషిణి మెడ కోశాడు.తప్పించుకోబోయిన సుభాషిణి ఛాతీ పై, వీపు పై పొడిచాడు.రక్తం మడుగులో ఉన్న సుభాషిణిని గిద్దలూరు లోని ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం మార్కాపురం తరలిస్తుండగా మార్గ మధ్యలో సుభాషిణి మృతి చెందింది. విషయం తెలుసుకొన్న నాని తప్పించుకొని తిరుగుతూ హైదరాబాద్ వెళ్లే ఉద్దేశ్యంతో డబ్బుకోసం తన తాతయ్య ఇంటికి రాచర్లకు రాగా పోలీసులు  మధ్యవర్తుల సమక్షంలో శ్రీఖర్ ని అరెస్ట్ చేసి శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు.

## కేసుకు సంబందించిన విచారణ అంశాలు

సుభాషిణి, శ్రీకర్ లు ఒకే స్కూల్ లో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. సుభాషిణికి, బాలకృష్ణ అనే వ్యక్తితో వివాహం అయింది. వారికి ఇద్దరు పిల్లలు. కొంతకాలానికి ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్న శ్రీకర్, సుభాషిణిల మధ్య పాత పరిచయం పెరిగి, వారి మధ్య అక్రమ సంబంధానికి దారి తీసింది. విషయం బాలకృష్ణ కు తెలిసి సుభాషిణి పై అనుమానం మొదలయింది. దీంతో మద్యానికి అలవాటుపడి తరచూ సుభాషిణిని కొట్టేవాడు. సభాషిణి, శ్రీకర్ లు కలిసి బాలకృష్ణ ను అడ్డు తొలగించు కోవాలని పథకం వేశారు. 2023వ సంవత్సరం ఏప్రిల్ 4 వ తేదీ రాత్రి మద్యం తాగి వచ్చిన బాలకృష్ణకు, మజ్జిగలో నిద్ర మాత్రలు కలిపి ఇచ్చింది. బాలకృష్ణ మజ్జిగ త్రాగి మత్తులో ఉండగా తన ప్రియుడైన శ్రీకర్ ను పిలుచుకొని, బాలకృష్ణకు ఊపిరి ఆడకుండా గుడ్డతో మొహం పై గట్టిగా ఒత్తగా, శ్రీకర్ ప్లాస్టిక్ త్రాడుతో మెడను బిగించి చంపి వేశారు. మరుసటి రోజు ఉదయానికి ఆత్మ హత్యగా చిత్రీకరించారు. బాలకృష్ణ పెద్దఖర్మ అయిన మరుసటి రోజు ఇద్దరూ హైదరాబాద్ వెళ్లి సహజీవనం చేశారు. ఇలా కొంత కాలం గడిచాక సుభాషిణి, మరొకరితో తరచూ ఫోన్ లో మాట్లాడుతుండగా ఇద్దరి మధ్య విభేదాలు ఏర్పడి గొడవలు జరిగాయి. ఈ క్రమంలో సుభాషిణి, శ్రీకర్ ని వదిలి ఒక్కతే రాచర్ల వచ్చింది. తరువాత తన పిల్లలను తీసుకొని గిద్దలూరు టౌన్ లో ఒక ఫ్యాషన్ షాప్ లో పని చేస్తూ జీవనం సాగిస్తోంది. శ్రీకర్ సుభాషినితో మాట్లాడాలని ఎంత ప్రయత్నించినా కుదరలేదు ఆమె మరొకరితో అక్రమ సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో సుభాషిణిని హత్య చేశాడు.ఈ కేసుకు సంబంధించి మిస్టరీని ఛేదించిన గిద్దలూరు అర్బన్ సీఐ కే. సురేష్ ను వారి బృందాన్ని మార్కాపురం డియస్పీ యు. నాగరాజు అభినందించారు

